పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక వాహన తనిఖీ,డ్రంక్ & డ్రైవ్ నిర్వహించిన పోలీసు అధికారులు | 1

నారద వర్తమాన సమాచారం

పల్నాడు జిల్లా పోలీస్…

పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక వాహన తనిఖీ,డ్రంక్ & డ్రైవ్ నిర్వహించిన పోలీసు అధికారులు

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఈ రోజు రాత్రి 10 గంటల నుండి ఆకస్మిక వాహన తనిఖీ కు మరియు డ్రంక్ & డ్రైవ్ కు ఎస్పి ఆదేశించారు.

పల్నాడు జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం,మరియు పరిమితి కి మించిన నగదు రవాణా కార్యకలాపాలు జరుగకుండా,
రాత్రి పూట అనవసరంగా తిరిగే జులాయి వారిని నివారించే విధంగా నిరంతరం అప్రమత్తంగా
ఉంటూ క్షుణ్నంగా వాహన తనిఖీలు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించిన ఎస్పి
ఈ తనిఖీ కార్యక్రమం అనేది పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా
ప్రతి రోజు పోలీసు స్టేషన్ పరిధులలో విస్తృతంగా నిర్వహించబడతాయి అని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు..